సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 27, జులై 2024 పేజీలు - 8

# నల్గొండలో ముగిసిన జాబ్ మేళా

నల్గొండ మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాకు మూడు ప్రముఖ కంపెనీలు హాజరుకాగా మొత్తంగా 65 మంది అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. వీరిలో 22 మంది ప్రాథమిక ఎంపిక కాగా ఇద్దరు పేటిఎం సంస్థలో ఉద్యోగం సాధించారు. ఉద్యోగం పొందిన వారికి ఉపాధి కల్పన కార్యాలయం జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సామ మాధవరెడ్డి ఇద్దరికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ప్రతినెల క్రమం తప్పకుండా రెండు జాబు మేళాలు నిర్వహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.





# ఆగస్టు చివరి నాటికి నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల పనులు పూర్తి

## రాష్ట్ర ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవం

## రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల పనులు ఆగస్టు చివరినాటికి పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్‌బిసి కాలనీ వద్ద నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆగస్టు చివరి నాటికి పనులు పూర్తి చేసి ప్రభుత్వ వైద్య కళాశాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశా లలో విద్యార్థులు, ప్రొఫేసర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని గత ఆరు నెలల నుండి వైద్య కళశాల పనులను వేగవంతం చేశామని చెప్పారు. ఉస్మానియా, గాంధీ, కాకతీయ తర్వాత ఎక్కువ మంది రోగులు వస్తున్నది నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికేనని తె లిపారు. ఈ వైద్య కళాశా పూర్తయితే విద్యార్థులకు ఎంతో విలుగా ఉంటుందన్నారు. ఇప్పటికే 95% పనులు పూర్తయ్యాయని, బాలికల వసతి గృహం సెప్టెంబర్‌లో పూర్తవుతుందని, పనులలో నాణ్యత ఉండాలని ఇంజ నీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రాష్ట్రంలోనే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను, ఉత్తమ వైద్య కళాశాలగా, మోడల్ వైద్య కళశా లగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆసుప త్రులకు వెళ్లి అప్పులపాలు అవుతున్నారని, పేద ప్రజలు ప్రభుత్వ ఆసుప త్రుల వైపు చూస్తున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశా లలో ఆరోగ్యశ్రీ సైతం అమలు చేస్తామని, అన్ని వసతులు కల్పిస్తామన్నారు. సిబ్బంది ట్రాన్స్‌పోర్‌ట కొరకు రెండు ఏసీ బస్సులను ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశఖూలకు 20 కోట్లు రూపాయలు మంజూరయ్యాయని, నర్సింగ్ కళాశాలను సైతం ఇదే క్యాంపస్‌లో నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

# తమది రైతు ప్రభుత్వం

## రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

తమది రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనం రాష్ట్ర బడ్జెట్లో 72,659 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించడమేనని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంటక్ రెడ్డి శుక్రవారం నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. బడ్జెట్‌లో రుణమాఫీకి 31 వేల కోట్లు, ఎస్ఎల్‌బిసి సొరంగం, శివన్న గూడెం, బ్రాహ్మణ వెల్లెముల, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజెక్టుల పూర్తికి ఎక్కువ నిధులు కేటాయించామన్నారు. పంచాయితీరాజ్, గ్రామాణీభివృద్ధికి 29 వేట కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బి కి 7315 కోట్లు కేటాయించామన్నారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం మొంచి చేయి చూపించిందని రాష్ట్ర ఏర్పడినప్పుడు 75577 కోట్ల రూపాయల మిగులు ఉంటే తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి 71357 కోట్ల అప్పుల రాష్ట్రంగా గత ప్రభుత్వం అప్పగించిదని ఆవేదన వ్యక్తం చేశారు. 37 వేల కోట్ల రూపాయలు ఇందిరమ్మ 6 గ్యారెంటీలు అమలు చేయడం కోసం కేటాయించ మని వివరించారు. ఒకటో తేదీనే ఉద్యోగులకు, పెన్షనర్లకు క్రమంగా అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసినటువంటి అప్పులు, వడ్డీలు కలిపి 42 వేల కోట్లు చెల్లించామని, రైతులకు ఇచ్చే 12 వేల రూపాయలను త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం వ్యవసాయానికి ఎన్నడు 72000 కోట్ల రూపాయలు కేటాయిందలేదని, దేశ చరిత్రవలో వ్యవసాయానికి సుమారు లక్ష కోట్లు ఖర్చు చేసిని రాష్ట్రం ఏది లేదన్నారు. పది రోజుల్లో బ్రాహ్మణ వెల్లెంల ట్రయల్ రన్ నిర్వహిస్తామని, డిసెంబర్లో కాలువలను పూర్తి చేస్తామని, ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను త్వరితగతిని పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామన్నారు. ప్రతి అసెంబ్లీలో నియోజకవర్గంలో 80 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో సమీకృత వసతి గృహాల నిర్మాణం చేపడుతామని, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి రెండు నెలలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొన్నారు.

## మునుగోడు-ఊకొండి-చిట్యాల

వివరాలు 8లో

# బస్ పునరుద్ధరణ ఎప్పుడో.....?

## దొనకల్ గ్రామంలో

# 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన




*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్గొండ జిల్లా, నల్గొండ మండలం దోనకల్ గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శుక్రవారం నాడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం బోరుబావుల మీద ఆధారపడిన ప్రాంతమని, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపుకున్నట్లయితే ఈ కష్టాలు తీరుతాయన్నారు. విద్యుత్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల ఏడు 33/11 కేవీ సబ్ స్టేషన్‌లను మంజూరు చేయడం జరిగిందని, వారంలో రేగట్టే 33/11 కేవీ సబ్ స్టేషన్ పనులను శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ద్వారి దొనకల్ చెరువును సైతం నింపుతామన్నారు. ఎస్ఎల్‌బిసి సొరంగం పనుల పూర్తికి 2200 కోట్లు కేటాయించండం

మిగతా 2లో

# దేవరకొండ డివిజన్ సెక్రెటరీగా ఎన్నికైన ఫిజికల్ డైరెక్టర్ సౌజన్య



చింతపల్లి, మేజర్‌న్యూస్ : స్కూల్ గేమ్ ఫెడరేషన్ దేవరకొండ డివిజన్ సెక్రెటరీగా ఎన్నికైన సౌజన్య పిడి జడ్.పి.హెచ్.ఎస్ వెంకటేశ్వర నగర్ (మాల్)కి, పిఆర్‌టియు చింతపల్లి మండల శాఖ పక్షాన ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# అస్సాంలో అనారోగ్యంతో జవాన్ మృతి




హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండల పరిధిలోని మదారిగూడెం గ్రామస్తుడు అస్సాం రాష్ట్రంలో జవాన్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా అనుముల మండలంలోని మదారిగూడెం గ్రామానికి చెందిన ఈ రెడ్డి మహేష్ 24 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపత్ పథకంలో భాగంగా 2022 సంవత్సరంలో సూర్యాపేటలో జరిగిన సెలక్షన్‌లో మహేష్ ఎంపికయ్యారు. అస్సాంలో డ్యూటీ చేస్తుండగా మహేష్ కు తీవ్రమైన జ్వరంతో చాతిలో నొప్పికి వచ్చి తీవ్ర అస్వస్థకు గురై చనిపోయాడు. మదర్ గూడెం గ్రామ ప్రజలు ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. కుమారుడి అకాల మరణంతో మహేష్ తల్లి పార్వతమ్మ గుండెలు అవిసెల రోదిస్తుండటం అక్కడున్న వారిని కంటతడి పెట్టిస్తుంది.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



చండూర్ మేజర్ న్యూస్ః మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శిలా అనసూయ గార్డెన్‌లో శుక్రవారం చండూరు బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చండూరు ఇంఛార్జ్ దర్శణ వేణు కుమార్ హాజరై మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను, నాయకులకు అన్ని విధాలుగా పార్టీ అండగా ఉండి వారిని కౌన్సిలర్‌గా గెలిపించుకుంటామని మున్సిపల్ చైర్మన్ బిజేపీ కైవసం చేసుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలుగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని వారు తెలియజేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రజాసమస్యలు, రోడ్ల సమస్యలపై త్వరలో ఆందోళన చేపడతాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగుస్వామి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బోడ అంజనేయులు, భూతరాజు శ్రీను, సోమ శంకర్, చెరుపల్లి కృష్ణ, గొల్లూరి వెంకన్న, పున్న అరుణోదయ, భూతరాజు రామకృష్ణ సాగర్ తదితరులు హాజరయ్యారు.

# ఆయిల్‌ఫామ్ సాగులో నంబర్‌వన్‌గా ఉండాలి



చివ్వెంల మేజర్ న్యూస్ః దేశంలోనే అయిల్‌ఫామ్ సాగులో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా ఉండాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలగిరి రైతు వేదికలో ఆయిల్‌ఫామ్ రైతుల సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పామాయిల్ దిగుమతి కారణంగా లక్ష కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని దేశం నష్టపోతుందన్నారు. దేశంలో ఆముదం, పొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ వంట నూనె ఉత్పత్తుల పటంటల దిగుబడులు ప్రతి ఏటా తగ్గుతున్నాయన్నారు. నూనెగింజలు సాగు రైతులకు భారమూ పూర్తిగా తగ్గిస్తున్నారని, ఈ నేపథ్యంలో అవసరాల కోసం ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా నూనె ఉత్పత్తులు పెంచుకునే అవకాశం ఉందన్నారు. అయిల్‌ఫామ్ సాగులో దేశంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటివరకు మొదటిస్థానంలో ఉండగా ఆ రాష్ట్రాన్ని అధిగమమించి తెలంగాణను నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహింస్తోందని పేర్కొన్నారు. పదెకరాల్లో పామాయిల్ సాగు చేసుకున్న రైతు 30 ఏళ్లపాటు ఏటా ఐటి ఉద్యోగి వలే అన్ని ఖర్చుల పోను 10 లక్షల రూపాయలు సులభంగా సంపాదించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి జగన్, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్, పతాంజలి కంపెనీ మేనేజర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దూదివెంకటాపురం గ్రామాన్ని సందర్శించిన జెడ్పీసీఈఓ



రాజాపేట, మేజర్‌న్యూస్ ః రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామాన్ని జెడ్పి సీఈవో శోభారాణ శుక్రవారం సందర్శించి త్వరలో కేంద్ర బృందం వెంకటాపురం గ్రామాన్ని సందర్శించనున్న నేపథ్యంలో డిపిఓ సునంద, ఎంపీడీవో నాగవేణితో కలిసి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వంటగది, మధ్యాహ్న భోజనం, అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు చేయించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కల పట్ల శ్రద్ద తీసుకోవాలని అధికారులకు సూచించి, రోడ్డు పక్కన చెట్లను నాటారు. అనంతరం ఎంపిడివో కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ సిబ్బంది హాజరు పట్టిక విదుల్లో సిబ్బంది ఉద్యోగుల విధులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీడీవోతో పాటు సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ ఇన్నారెడ్డి, ఎంపీవో కిషన్ పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందని, తాను ఎల్లప్పుడు ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని, తెలంగాణ రాష్ట్రం కోసం ముందుగా రాజీనామా చేసింది నేనేనని ఆయన అన్నారు. బడ్జెట్లో వ్యవసాయానికి 72000 కోట్లు కేటాయించామని, ప్రాజెక్టుల కోసం 22 వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. దొన కల్‌లో లూజ్ వైర్ల సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు రెండు మంజూరు చేయానలి సీఎండి భిక్షపతితో ఆయన కోరారు. యువతకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, క్యాబినెట్లో 100 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. అదేవిధంగా విజయవాడ-హైదరబాద్ 6 లైన్ల రహదారికి 2000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఆర్ ఆర్ ఆర్ ప్రాజెక్టును 15000 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర టాన్స్ఫర్ట్ సిజిఎం భిక్షపతి మాట్లాడుతే దొనకల్ ప్రాంతానికి అడిగిన వెంటనే సబ్‌స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని, రెండు, మూడు నెలల్లో 33/11 కెవి సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుంటేనే అందరూ బాగుపడతారని, దీంతోపాటు, విద్య, వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని, అలాగే నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు దొనకల్లు సబ్‌స్టేషన్ ద్వారా వీలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాన్స్కో ఎస్ఈ చంద్రమోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఎలక్ట్రిసిటీ డిఈ, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిడబ్ల్యూసి గోదాం ఎదుట మూడవ రోజు కొనసాగుతున్న ధర్నా



చివ్వెంల, మేజర్‌న్యూస్ : కాటన్‌బిల్స్‌ను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక లారీలను అనుమతి ఇవ్వాలని సూర్యాపేట లారీ యజమానుల సంఘం అధ్యక్షులు అనంతల కృపాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బలరాం నాయక్ తండాలోని సిడబ్ల్యూసి గోదాం ఎదుట సూర్యాపేట లారీ యజమానుల సంఘం సభ్యులు నిర్వహిస్తున్న ధర్నాను శుక్రవారం మూడవ రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు చెందిన లారీలకు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన లారీలను తక్షణమే లోడింగ్ అవకాశం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక లారీలకు లోడింగ్ అవకాశం కల్పించేంతవరకు గోడౌన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మాకు లోడింగ్ పెట్టేవరకు ఇతర రాష్ట్రాలలో లారీలను గోడౌన్ లోపలికి అనుమతి ఇవ్వమని హెచ్చరించారు. ఎగుమతులు లేక ఇబ్బంది పడుతున్న మాకు వెంటనే లోడింగ్ చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండు సంతోష్, కోశాధికారి అనంతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎల్గూరి రాంబాబు గౌడ్, వీరస్వామి, సహాయ కార్యదర్శి ఆవిరే మల్లేష్ వర్మ, రాచకొండ రాములు, సంయుక్త కార్యదర్శి పిన్ని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డిండి తహసీల్దార్‌గా అంబటి అంజనేయులు



డిండి, చేజర్‌న్యూస్ ; డిండి నూతన తహసీల్దార్‌గా అంబటి అంజనేయులు శుక్రవారం బాద్యతలను చేపట్టారు. జనగాం జిల్లా జాపర్గడ్ మండల తహసీల్దార్‌గా పనిచేస్తు బదిలిపై డిండి కి వచ్చారు. ఇక్కడ పనిచేసన తిరుపతయ్య బదిలిపై వెల్లిన విషయం తెల్సిన విషయమే. ఈ సందర్బంగా నూతన తహసీల్దార్ అంజనేయులు విలేకర్లతో మాట్లాడుతు , మండల సమష్యలు అవగాహన చేసుకుని , అందరికి అందుబాటులో వుంటు ప్రజల సమస్యలు పరిస్కరించుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజా ప్రతినిదులు రాజకియ పార్టీల నాయకులు , రైతులు, మండల పరదిలోని సమస్యల పరిస్కారానికి సహాయ సహాకారాలు అందిచాల్సిందిగా ఆయన కోరారు. వివిద వర్గాల వారు ఆయన ను శాలువాలతో ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్




కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రంలో శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 2024-25 వార్షిక బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3%. ఇది గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువగా గత బడ్జెట్లో విద్యారంగానికి 21.389 కోట్ల రూపాయలు కేటాయించింది. ఇది ప్రస్తుతం 21.2092 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వం విద్య ఏ మాత్ర అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ భావిస్తుంది. ఈ బడ్జెట్లో గత ఆరెళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్స్ 7 వేట కోట్ల పైగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. వెంటనే ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు జై చరణ్, ఇద్ది రాములు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం

## బిజెపి ఏస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్

నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని బిజెపి ఏస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మతో బిజె పి కార్యాలయం నుండి ఎస్సీ మోర్చా నాయకులు స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర పోలీసులు అడ్డగించడంతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రజాస్వామ్య బద్దంగా కనీసం నిరసన తెలియజేసే హక్కు కూడా అణిచివేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పూర్తిగా తుంగలో తొక్కుతూ ఈ ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించిందని, కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లాలో 11 సీట్లు ఇస్తే రాష్ట్ర బడ్జెట్‌లో మాత్రం నల్గొండకు కాంగ్రెస్ గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మిరాయల వెంకటేశం, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ, చింత శివరామకృష్ణ, మండల అధ్యక్షులు బొగరి అనిల్ కుమార్, యనమల మహేష్, పల్లె ప్రకాష్ పాల్గొన్నారు.



# వాసవి వనతి క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు నివాళులు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా శుక్రవారం నేరేడుచర్లలో వాసవి వనతి క్లబ్‌ల ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన కల్నల్ సంతోష్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, అధ్యక్షుడు గెల్లి లక్ష్మీ నరసింహారావు, ప్రముఖ వ్యాపారవేత్తలు భువనగిరి అంజయ్య, గుండా సత్య నారాయణ, ఉప్పల పుల్లయ్య, ఊటుకురు నటరాజ్, ఓరుగంటి శ్రీనివాస్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప్పల కృపాకర్, పాల్వాయి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయం చేయకపోతే మిలిటెంట్ ఉద్యమాలను చేస్తాం

## – పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటివల కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆత్మ గౌరవం దెబ్బతీసిన బడ్జెట్‌లలో విద్యా రంగానికి నిధులు కేటాయించకపోవడం జరిగినదని తెల్పారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మరియు గుండెబోయిన శంకర్.వీరి మాటలాడుతు ఇకనైన ఇచ్చిన బడ్జెట్‌లలో సవరణలు చేసి బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఆగ్రవర్ణ కూలలలోని పేద విద్యార్థులు,మైనార్టీలకు అధిక నిధులు కేటాయించాలని లేనిచో రాబోవు రోజులలో మిలిటెంట్ పోరాటాలను చవి చూస్తారని హేచ్చరించారు.ఈ సందర్బంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్గి బోమ్మలను దహనం చేసి ,విద్యార్థులతో కలసి నిరసనలు నిర్వహించారు.వీరికి బీఆర్ఎస్ పార్టీ నుండి భువనగిరి పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్,కౌన్సిలర్ భగత్,సిరిపంగ సుభాష్,తుమ్మేటి మహేష్ పాల్గోన్నారు.ఈ సందర్బంగా వీరు మాటలాడుతు 60శాతం బీసీలు ఉన్న వారికి రాష్ట్ర బడ్జేట్‌లలో 2శాతం నిధులుకేటాయించడం దుర్మార్గం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటివల ఎన్నికలలో బీసీలే ఊపిరి అని చెప్పి అధికారంలోకి వస్తే బీసీలకు 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పడం ఓట్లు వేయించుకుని గెలిచి అధికారంలోకి వచ్చి బీసీలను విస్మరించడం అన్యాయం అని ఆరోపించారు.77సంవత్సరాల స్వతంత్ర భారదేశంలో 85కోట్లు ఉన్న బీసీ లకు 3300కోట్లు కేటాయాంచడం దుర్మార్గం అన్నారు.దోపిడి పీడిత వివక్షకు గేరైన జాతులను ఆదుకోవల్సిన భాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నదని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ లకు రాజకీయంగా,విద్య వైద్య రంగాలలో అవకాశాలు కల్పించాలని లేనిచో బీసీ సంఘం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమాలను నిర్వహిస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో సామాజిక వేత్త బట్టు రామచంద్రయ్య,రమాదేవి,ఉషారాణి,భాస్కర్,వినయ్,సుమన్ పాల్గోన్నారు.

### 28న బీసీ హక్కుల సాధన సమితి

# రాష్ట్ర విస్తృత కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

## బిసి ఉద్యమకారుడు ధనుంజయ నాయుడు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ఈ నెల 28న హైదరాబాదులోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లోని రాజ్‌బహదూర్ గౌర్ హాల్ నందు జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర విస్తృత జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయంలో ప్రజాభవన్ నుండి విడుదల చేసిన ప్రతికా ప్రకటనలో స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాల కాలంలో బీసీలు గురైనంత వివక్షతకు ఎవరూ కూడా గరికాలేదని, జెండాలు మారినా పాలకులకు బీసీల పట్ల వాళ్ల నిర్లక్ష్యం వైఖరి కొనసాగుతూనే ఉన్నదని, నేడు బీసీ వ్యక్తి ప్రధాన మంత్రిగా ఉన్నప్పటికీ ఈ దేశంలోని జనాభాలో 56% ఉన్న బిసిలకు జరిగింది అన్యాయమే తప్పా న్యాయం జరగలేదన్నారు. జనాభా దామాషా ప్రకారం ఏ కులం వారికి ఎంత శాతం ఉందో ప్రభుత్వం సంక్షేమ పథకాలు రాజకీయ రిజర్వేషన్లు అంతే శాతం ఆయా కులాల వారికి కేటాయిస్తే బిజెపి పార్టీకి వచ్చే నష్టం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ నెల 28వ తేది సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఇంచార్జీ ఎన్‌బాల మల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హాజరవుతున్నారని తెలిపారు. ఆయన వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి మఠంపల్లి మండల సీపీఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షడు చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.

# కార్గిల్ అమల వీరుల త్యాగాలు మరువలేనివి

## – బూర్గు మణికంత గౌడ్

భువనగిరి మేజర్‌న్యూస్ఃకార్గిల్ యుద్దంలో భారత జవానుల త్యాగాలు మరువలేనివి అని బీజేవైఎం జిల్లా ప్రదాన కార్యదర్శి బూర్గు మణికంత గైడ్ తెల్పారు.ఈ సందర్భంగా రాష్ట్ర మరియు బిజేవైఎం పిలుమేరకు భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామములో యూవ మోర్చా మండల అధ్యక్షులు దూసరి శ్రీకాంత్ గౌడ్ ఆద్వర్యంలో కార్యక్రమమును నిర్వహించారు.ఈ కార్యక్రమమునుకు ముఖ్య అతిథిగా జిల్లా ప్రదాన కార్యదర్శి బూర్గు మణికంత గౌడ్ పాల్గోని మాటలాడుతు కార్గిల్ విజయ్ దివాస్‌ను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్బంగా మనం ఇక్కడ కూడ నిర్వహించడం చాలా మంచి పరిణామాం అని తెల్పారు.ఇది 1999 పిబ్రవరి నుండి జూలై 26 వరకు జరిగిన యుద్దంలో భారత జవానులు విజయం సాధించారని తెల్పారు.ఈ విజయం అప్పటి ఎన్డీ కూటమి ప్రదాన మంత్రి ఆటల్ బిహరి వాజ్‌పేయ్ ఆద్వర్యంలో జరగడం చాలా గొప్ప విషయం అని కొనియాడినారు.ఈ కార్గిల్ విజయంను కాంగ్రేస్ ప్రభుత్వం జరపలేకపోయినదని తెల్పారు.భారత సైనికుల వీర పోరాట ఫలితంగా ఈ విజయంను అందరం జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో భువనగిరి సిద్దు,ఎనబోయిన మహేష్,తోటకూర వెంకటేష్,ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.



# ఎస్సీ, ఎస్టీ చట్టాలను అమలు చేయండి

## కట్టెల శివ కుమార్




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక ప్రగతి నిధి చట్టం పట్ల పౌర సమాజం పూర్తి అవగాహన కలిగిఉండాలని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శివలింగం అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సిటిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత గిరిజనుల రక్షణ చట్టాలు, సంక్షేమ, అభివృద్ధి చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరగవలసిన అవసరం ఉన్నదన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలను సంఘటిత పరిచి చైతన్యం చేయవలసిన భాద్యత పౌర సమాజంపై ఉన్నదన్నారు. ఇందుకోసం కృషి చేస్తున్న దళిత సంఘాలకు అభినందనలు తెలిపారు. జిల్లాలో సిటీజన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆవిర్భావం జరగడం నూతన కమిటీ ఎన్నుకోవడం మంచి పరిణామమని ఈ కమిటీలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని అంతేకాకుండా కమిటీల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. దళిత గిరిజన విశ్రాంత ఉద్యోగులు, అడ్వకేట్‌లు, జర్నలిస్టులు, దళిత గిరిజన నాయకులు పాల్గొన్నారు. అనంతరం నూతన అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహదారులుగా మేడి లక్ష్మయ్య, కట్టెల శివకుమార్, కె.మధు, డి.నాగయ్య, కె. విజయలక్ష్మి, మోహన్, కె.యాదయ్య, మౌనిక తదితరులను ఎన్నుకున్నారు.

# సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కృషి చేయాలి

## గుడిపాటి సైదులు




తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కోరినారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో పాల్గొని మాట్లాడినారు. మండలంలో సొసైటీ కింద 507 మంది రైతులకు గాను రూ.2,48,98,197 కోట్లు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపినారు. కొత్తగా రుణం తీసుకోవాల్సిన రైతులకు ఎకరానికి రూ.45 వేల చొప్పున రూ.1.50 లక్షల వరకు రుణం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్, డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మజీదు, బిక్షం రెడ్డి, రవీందర్ రెడ్డి, యాకయ్య, ఈదప్ప, రామ నర్సమ్మ, పూలమ్మ, చాంప్ల నాయక్, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

# నేడు జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో నూతనంగా జూనియర్ సివిల్ కోర్టు, మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం ప్రారంభం కానుంది. గత ప్రభుత్వ కాలంలో ఈ కోర్టు మంజూరైంది. తాత్కాలికంగా కొండకింద యాదాద్రి దేవస్థానానికి చెందిన తులసీ కాటేజీలోని ఓ భవనాన్ని కోర్టు నిర్వహణకు కేటాయించారు. ఈ మేరకు ప్రారంభోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్, జస్టిస్ టి.వినోద్ కుమార్, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనతో పాటు పలువురు ప్రముఖులు రానున్నట్లుగా యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడ్లస్వామి తెలిపారు. చాలా కేసులు ఇక్కడే వాదించే, తీర్పులతో పరిష్కారం దొరికే అవకాశం ఉండటంతో స్థానికులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు

# నివాళులర్పిస్తున్న సామాజిక కార్యకర్తలు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట సామాజిక బాధ్యతతో శుక్రవారం తెలంగాణ టిడిపి శుక్రవారం విజయ దివస్ కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు జోహార్ అర్పించాము. ప్రాథమిక హాస్పటల్ నందు రోగులకు అరటి పండ్లు పంచడం జరిగినది. వారిని స్మరిస్తూ గుర్తించి జైహింద్ అనే నినాదాలు చేశాము. సామాజిక కార్యకర్త రాజేందర్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, టౌన్ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, సీనియర్ కార్యకర్త సజ్జ శేషగిరిరావు, వల్లాల నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాయిష్, మండల అధ్యక్షుడు రాజు యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, కర్నాటి ధనంజయ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు వెంకటేశం, బిజెపి సీనియర్ నాయకులు నోముల గణేష్, రచ్చ సత్యనారాయణ, బండిరాల సుశీల, టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ఏలే శ్రీను, పట్టణ ఉపాధ్యక్షులు చేరాల లింగయ్య, ఒంటెద్దు సత్యం, కోశాధికారి సీత లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు చిటుకుల అమ్మదాస్, జ్ఞానేశ్వర్, లింగస్వామి, సిద్దు, వెంకటేశం, లక్ష్మీనారాయణ, ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షులు నరసింహ, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజలు ప్రతిరోజు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 13వ వార్డులో "డ్రైడే - ఫ్రైడే"కార్యక్రమములో భాగంగా మున్సిపల్ శాఖ, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వార్డులో పర్యటించి ఇళ్ళల్లో ఉండే టుబ్బులు, సిమెంట్ ట్యాంకులు, పాత టైర్లు, కూలర్లు, డ్రమ్ములు, రోళ్లు ఇతర సామాన్లలో చాలా రోజుల నుండి నిల్వ ఉన్న నీటిని తొలగించి, వాటిని శుభ్రపరచుకోవాలని తద్వారా దోమలు పెరగకుండా నియంత్రించడం ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 9,43,076. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్.

# కోదాడలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన



కోదాడ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు ఎటువంటి ప్రయోజనం లేదని మరియు కొన్ని ప్రాంతాలకే బడ్జెట్‌లో కేటాయింపులు చేయటం దురదృష్టం కరమని, పక్షపాత ధోరణితో బడ్జెట్ ప్రవేశపెట్టారని కోదాడలో శుక్రవారం అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో రంగా థియేటర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో డ్రై పోర్టు మంజూరు చేయాలేని, 100 పడకల హాస్పిటల్‌ని పెద్ద ఎత్తున నిర్మించాలని, బైపాస్‌లోని కట్ట కొమ్ము గూడెం జంక్షన్ వద్ద అండర్ పాస్ నిర్మించాలని, రామాపురం ఎక్స్ రోడ్‌లో అండర్ పాస్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్చు వెలింగి రాజు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన, అసెంబ్లి కో- కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యాదా రమేష్, పార్లమెంటరీ సంక్షేమ పథకాల కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్ రావు, పురుషోత్తం మునగాల బిజెపి మండల అధ్యక్షులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్, బిజెపి కోదాడ పట్టణ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు, గోదేశి లక్ష్మణ్, జల్లా జనార్ధన్, చల్లా వెంకటకృష్ణ, చీదళ్ళ సతీస్, దుగ్గి వెంకటేష్, చిలుకూరు శ్రీనివాస్ వెలువోలు చిట్టిబాబు వంగాల పిచ్చయ్య, గాదరి పుల్లారావు, ఎండి మతీన్, రామకృష్ణ, నరేందర్, వెంకటేశ్ యాదవ్, ఉప్పతల చిన్న, శ్రీహరి పాల్గొన్నారు.

# ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్



కోదాడ, మేజర్‌న్యూస్ : దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు, డాక్టర్ గుండా మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో ప్రధాన రహదారిపై కార్గిల్ యుద్ధంలో పోరాడి అమరుడైన గోపయ్య చారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ సరిహద్దుల్లో సైనికులు విధులు నిర్వర్తించడం వల్లే ప్రజలందరూ సంతోషంగా ఉంటున్నారని తెలిపారు.నేటి యువత దేశ సైనికులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించారు.. ఈ కార్యక్రమంలో ప్యాట్రన్ గుండపునేని నాగేశ్వరరావు, పిఆర్వో శేకురమేష్, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాచకుడి మృతదేహానికి అంత్యక్రియలు



కోదాడ, మేజర్‌న్యూస్ : నాటి విద్యావంతుడు పరిస్థితుల ప్రభావం వల్ల యాచకుడిగా మారి దుర్భర జీవితం గడుపుతూ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన వంశీకృష్ణ మృతదేహానికి స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమర గ్రామానికి చెందిన పేద ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టి న తూములూరి వంశీకృష్ణ పెద్ద చదువులు చదువుకొని సమాజ సేవ చేయటంతో పాటు రేషన్ కార్డులు సర్టిఫికెట్లు పిచ్చి ఎంతో చేశాడని ఆ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కనకాల వెంకటరామయ్య కనకాల నారాయణ ఆర్యవైశ్య పెద్దలు కొనియాడారు. అతని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి ఇరుకుళ్ల చెన్నకేశవరావు, జాయింట్ సెక్రటరీ యాద. సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య, సులోచన, కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, రాయపూడి వెంకటనారాయణ, బంధువులు రేపాల నాగేందర్, తూములూరి గోపి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్

## కోదాడలో ఘనంగా వన మహొత్సవం





కోదాడ, మేజర్‌న్యూస్ : భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3, 5, 6 వార్డుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహొత్సవం కార్యక్రమాన్ని కమిషనర్ రమాదేవి స్థానిక వార్డు కౌన్సిలర్లు కందుల కోటేశ్వర రావు, చంద్రశేఖర్‌లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. వార్డుల్లో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. సీజనాల్ వ్యాధులు, దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్ర మంలో డి.ఈ రాజ్యలక్ష్మి, ఏ.ఈ. అంజలి శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఈ భవాని, రవీందర్, నాగరాజు, ఆశ వర్కర్లు, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని లక్కారం లోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కొరుతు నిరసన కార్యక్రమును నిర్వమించారు. ఈ సందర్బంగా వారు మాటలాడుతు గత 11 సంవ్సరాలుగా తాము ఒకే చోట ఉన్నామని,తమ కుటుంబాలకు కూడ దూరంగా ఉన్నామని,తమకు బదిలీలు లేక అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని,తమకు వెంటనే బదిలీలు ఇవ్వాలని కోరారు.0 1 0 పద్దు దా తమకు వేతనాలు చెల్లించాలని కోరారు.హెల్త్ కార్డులు జారీ యేయాలని,ఖాళీగా ఉన్న పీజీటీ,పిఈటి పోస్టులను భర్తి చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ దీపా,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.



రైతు ఋణ మాఫీ బడ్జెట్‌లో బీసీలకు అధిక నిధులు కేటాయించినందుకు

# సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఏక కాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసినందుకు, గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో బీసీ ల సంక్షేమం కోసం 9200 కోట్లు కేటాయించినందుకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్ మీడియాతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా బీసీల కోసం 9200 కోట్లు బడ్జెట్ కేటహించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రుణమాఫీ చేయడం వలన రాష్ట్రంలో ఉన్న 60 శాతం మంది బీసీలు లబ్ది పొందడం జరిగింది అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదు అని విమర్శించారు. గత ప్రభుత్వం బీసీ లకి 6000 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి ఖర్చు కూడా చేయలేదు అని మండి పడ్డారు. రాష్ట్రంలోని బీసీ గురుకులలకి కూడా బడ్జెట్ కేటాహించడం శుభసూచకం అన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీ కులగణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన చరిత్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కులగణన చట్టబద్ధత కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. బీసీ లోకం మొత్తం కాంగ్రేస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాదగొని మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ యాదవ్, గుర్రాల పరమేష్, ఈర్ల లింగస్వామి యాదవ్, కృష్ణ, గణేష్, నకిరేకంటి అజయ్ కుమార్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీసీ నేతలు

▶▶ బడ్జెట్‌లో బీసీలకు రూ. 9200 కోట్ల కేటాయింపులు హర్షణీయం ▶▶ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటంతో బీసీ నేతల హంగామా.. ▶▶ బీసీల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ▶▶ బీసీ కుల గణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది ▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండి చెర్వు వెంకన్న గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీల సంక్షేమం కోసం బడ్జెట్లో రూ. 9200 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండి చెర్వు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. శుక్రవారం బషీర్బాగ్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో గండి చెరువు వెంకన్న గౌడ్ బీసీలను ఉద్దేశించి మాట్లాడారు... బీసీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. ఏ కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి నిజమైన రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అరచేతిలో వైకుంఠం చూపుతూ సాగించిన పదేళ్ల పాలనలో బీసీలు, రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తరు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ రైతుల వడ్డీలకు కూడా సరిపోలేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ బీసీలకు రూ. 6000 కోట్ల బడ్జెట్ కేటాయించి, చేసిన ఖర్చు శూన్యమని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ గురుకులాలకు సైతం బడ్జెట్లో కేటాయింపులు చేయడం హర్షనీయమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన బీసీ కులగనన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్నిదని కొనియాడారు. చట్టబద్ధత కోసం కూడా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వంగా కాంగ్రెస్ నిరూపించుకొనదని చెప్పారు. రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెడుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడని అన్నారు. బీసీలకు అండగా నిలబడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి తామంతా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాధగోని మహేష్, ఉపాధ్యక్షుడు నేరేటి మలేషియాదవ్ ,గుర్రాల పరమేష్, ఈర్ల లింగస్వామి యాదవ్, కృష్ణ ,గణేష్, నకిరేకంటి అజయ్ కుమార్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మలక్‌పేట్ ప్రభుత్వ అంధ బాలికల హాస్టల్ వార్డెన్ సస్పెండ్-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మలక్‌పేట్‌లోని ప్రభుత్వ అంధ బాలికల పాఠశాలలో 8 సంవత్సరాల అంధ బాలికపై అత్యాచారం జరిగిందనే ఆరోపణ ప్రసాద మాధ్యమాలల్లో వచ్చిన నేపథ్యంలో, ఈ ఘటనపై నిజ నిర్ధారణ,పూర్తి విచారణచేసి నివేదికను ఇవ్వడానికిగాను ఒక ఉన్నత స్థాయి కమిటీలో ముగ్గురు సభ్యులతోకూడిన జాయింట్ కమిటీని ప్రభుత్వం నియమించిందని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ జాయింట్ కమిటీలో చైర్మన్‌గా వికలాంగుల సాధికారత శాఖ డైరెక్టర్,కమీషనర్ బి. శైలజా,కమిటీ సభ్యులుగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి డి. ఆశన్న,వికలాంగుల సాధికారత శాఖ సహాయ సంచాలకులు ఏ. రాజేందర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 8సంవత్సరాల అంధ బాలికపై అత్యాచారం జరిగినట్లు ప్రసార మాధ్యమాల్లో వచ్చిన సంఘటనపై మలక్‌పేట ఇన్‌ఛార్జీ వార్డెన్ బి. స్వప్నను సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

# గ్రేటర్ ఈస్ట్‌లో నిర్మాణ రంగానికి అనుకూల అవకాశాలు : ఐజిబిసి శేఖర్ రెడ్డి

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :గ్రేటర్ ఈస్ట్ లో నిర్మాణ రంగానికి అనుకూల అవకాశాలు ఉన్నాయని ఐ జి బి సి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కే పురం లోని టిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ యూత్ వింగ్ లాంచింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధి లుగా ఐజిబిసి సి.శేఖర్ రెడ్డి, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రావు ,సాగర్, క్రెడాయ్ ఈసీ మెంబర్ మురి శెట్టి శ్రీనివాస్ లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో కొత్తగా వస్తున్న సెకండ్ జనరేషన్ వారికి యూత్ వింగ్ లాంచ్ ద్వారా అనేక విషయాలు తెలుసుకొని నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులు కనుగుణంగా వారు కష్టపడితే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. అతి తక్కువ ధరలోనే నాణ్యమైన నిర్మాణాలు వినియోగదారులకు అందించేందుకు ఇలాంటి ప్లాట్ఫారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణ రంగంలోకి కొత్తగా వచ్చే వారికి సిమెంట్, స్టీల్ లాంటి ధరలు తేడాలో వ్యత్యాసం ఉండి నష్టపోకుండా ఉండేందుకు ఈ యూత్ వింగ్ లాంచ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఒకరి అనుభవాలు మరొకరు పంచుకునేందుకు ఈ




ప్లాట్ఫారం తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం యూత్ వింగ్ అధ్యక్షునిగా టి విక్రమ్, జనరల్ సెక్రటరీగా మేఘన, ట్రెజరర్ గా అక్షయ్ సాదును ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ టిఎన్ఆర్ గ్రూప్ టి నరసింహారావు, అధ్యక్షుడు మారం సతీష్ కుమార్, జనరల్ సెక్రెటరీ మల్యాగ్గిరి రవీంద్ర కుమార్, ట్రెజరర్ పి ఉపేందర్, ఉపాధ్యక్షులు బి. పాండురంగారెడ్డి, ఎం శ్రీకాంత్, సి శ్యామ్ కిరణ్, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున ది నెక్స్ట్ జెన్‌లో ఘనంగా శాకాంబరీ వేడుకలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: చంపాపేట డివిజన్ పరిధి గాయత్రి నగర్ చౌరస్తాలోని నాగార్జున ది నెక్స్ట్ జెన్ స్కూల్లో శుక్రవారం శాకంబరీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రకరకాల కూరగాయలతో అలంకరించిన అమ్మవారి రూపం విశేషంగా ఆకట్టుకుంది. పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ పండ్లు, కూరగాయలు ప్రకృతి మానవాళికి అందించిన గొప్ప వరం అని అన్నారు. పండ్లు కూరగాయలలోని పోషక విలువలపై చిన్నారులకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారులు జంక్ ఫుడ్ కు అలవాటు పడకుండా ప్రకృతి సిద్ధమైన, అన్ని పోషకాలతో సమతుల్యమైన ఆహారాన్ని తీసుకునే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విఠల్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. రవీందర్ రెడ్డి, ఇన్చార్జులు రూప, జ్యోతి, సరిత, మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాస్టర్ ఆఫ్ డవలప్ మెంట్ ఎక్సలెన్స్ అవార్డు -2024"ను సొంతం చేసుకున్న అన్వితా గ్రూప్

**-శృతి హాసన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అన్వితా ఎండి అచ్యుతరావు బొప్పన**

**-రియాల్టీ దిగ్గజ ప్రముఖుల సమక్షంలో అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాల్టీ అవార్డుల పంపిణీ**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు డల్లాస్, దుబాయ్ లలో నిర్మాణ రంగంలో గణనీయంవైన విజయాలు నమోదు చేస్తున్న అన్విత గ్రూప్ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాల్టీ అవార్డుల కార్యక్రమంలో మాస్టర్ ఆఫ్ డవలప్ మెంట్ ఎక్సలెన్స్ అవార్డు 2024ను సొంతం చేసుకుంది. హైదరాబాద్ హోటల్ తాజ్ కృష్ణ వేదికగా శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ సినీ కథానాయిక శృతి హాసన్ చేతుల మీదుగా అన్విత గ్రూపు ఎండి అచ్యుత రావు బొప్పన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీలో నూతన అవిష్కరణల స్వీకరణ అనే అంశంపై జరిగిన చర్చలో అచ్యుతరావు బొప్పన మాట్లాడుతూ నూతనత్వాన్ని స్వాగతిస్తూ అంతర్జాతీయ పోకడలకు అనుగుణంగా మార్పుకు సిద్ధం కావాలన్నారు. వినియోగదారుని ఆసక్తికి అనుగుణంగా భవన నిర్మాణాలు సాగినప్పుడు మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అన్విత గ్రూపు రానున్న కాలంలో కోటి చదరపు అడుగుల విస్త్రీర్ణాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు రానుందని వివరించారు. చర్చలో హానర్ హోమ్స్ డైరెక్టర్ స్వప్న కుమార్, నీమ్స్ బోరో గ్రూపు ఎండి కృష్ణ భగవాన్ పాల్గొన్నారు. అవుట్ లుక్ బిజినెస్ ఎడిటర్ సుచేతనా రాయ్ కీలకోపన్యాసం చేయగా, అన్విత గ్రూపు డైరెక్టర్లు సరిత కాకర్ల, అనూప్ బొప్పన, అన్విత బొప్పన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలో గల శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారికి ఆరో బోనం సమర్పణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి ఆరో బోనం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి జంట నగరంనుంచేగాక,శివారు ప్రాంతాలనుంచికూడ భక్తులు భారీగా తరలివచ్చి, అమ్మవారికి సాక,బోనాలను సమర్పించి, తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయంలో కుంకుమార్చన,హోమంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల, ఉత్సవ తాత్కలిక కమిటీ చైర్మన్ అర్వింద్ మహేష్‌కుమార్,ఆలయ ప్రొఫెషనల్ వర్కర్స్ అధ్యక్షులు సాయిబాబా చారి,గోల్కొండ కోట శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవా సమితి విశ్వకర్మ అధ్యక్షులు శ్రీకాంత్‌చారి,మహంకాళి అమ్మవారి పూజారి సురేష్ చారి,శివచారి,విజయ్ ,వినోద్,నవీన్, ఆశోక్,శివశంకర్,రేణుక పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోషామహల్ బోనాల సంబరాలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃప్రత ఏటా గోషామహల్ పరిసర బస్తీ ప్రజలు బుధవారం రోజున బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈసారికూడ బుధవారం రోజు స్థానిక ప్రజలు సామూహికంగా స్థానికంగానున్న అమ్మవారి దేవాలయాలు అయిన శ్రీదుర్గా మాత,చాక్నావాడి దుర్గామాత,చాక్నావాడి గండి మైసమ్మ దేవాలయం,చాక్నావాడి సాథ్ మందిర్,దుర్గామాత దేవాలయం, ఉజిలి మహంకాళి దేవాలయం, మాల్ మైసమ్మ దేవాలయాల్లో స్థానిక ప్రజలు అమ్మవారికి సాకవేసి, సామూహికంగా బోనాలు సమర్పించి,తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. గురువారం రోజు ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు,నృత్యాలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హజారి భవన్‌వద్ద సంఘ సేవకుడు జి.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా స్వాగత వేదికను ఏర్పాటుచేసి, ఫలహార బండ్లకు,బోనాల నిర్వాహకులకు ఘనంగా సత్కరించారు. అంతేగాక బోనాల ఉత్సవాల సందర్భంగా పోలీసు బందోబస్తును నిర్వహించిన షాహినాయత్‌గంజ్ పోలీసు అధికారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# చందుపట్లలో సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమము

## – టీచర్ భాగ్య



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని చందుపట్ల గ్రామములో అంగన్వాడీ కేంద్రం ఆద్వర్యంలో గ్రామ ప్రజలకు వర్షా కాలం కావడంతో వచ్చు సీజనల్ వాధ్యుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. గ్రామములో తిరిగి ఇండలలోని నీటి కుండలు, కుళాయిలు, రబ్బర్ ట్యూబులు, కొబ్బరి చిప్పలు, గుంతలలో వర్షం నీరు నిలుడంతో దోమలకు నిలయాలుగా మారుతాయని, అవి మనలను కుట్టినప్పుడు వివిధ రకాల జబ్బులకు లోనౌతామని ప్రజలకు వివరించారు. వర్షాకాలంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెల్పారు. ఈ కార్యక్రమములో డా॥తులసి, సునిత ఎచ్.ఎ, ఆశా సంధ్యారాణి, ఆశా మంగమ్మ, శ్రీనివాస్ రెడ్డి ,అంగన్వాడీ టీచర్లు భాగ్య, యమున, లక్ష్మీ, కారోబార్ సంజీవ తదితరులు పాల్గోన్నారు.

## కీ॥శే॥జనగాం భావన జ్ఞాపకార్ధంగా

# భువనగిరి ప్రజలకు వైకుంఠ రథం బహుకరణ




భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్ జనగాం కవిత–నర్సింహ్మా కుమార్తే జనగాం భావన ఇటీవల మరణించడంతో తన కూతురు జ్ఞాపకార్ధంగా భువనగిరి ప్రజలకు వైకుంఠ రథంను శనివారం ఉదయం 9.30నిమిషాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మాజీ జిల్లా అధ్యక్షులు పి.వి శ్యాంసుందర్‌రావు, బీజేపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,వైస్ చైర్మన్ మాయ దశరధ, మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి చేతుల మీదగా అందించడం జరుగుతుందని తెల్పారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహ్మా చారి మాటలాడుతు రాబోయో రోజులలో తన పాప పేరు మీద సేవా కార్యక్రమాలను కూడ భువనగిరి పట్టణంలో ప్రారంబిస్తామని తెల్పారు.

# కలెక్టర్‌కు వినతి పత్రంను ఇచ్చిన పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు మల్లేశం గౌడ్



ఆత్మకూర్(ఎం) మేజర్ న్యూస్ ః మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంనకు తనిఖికి వచ్చిన జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగేను పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు మల్లేశం గౌడ్ కలసి వినతి పత్రంను ఇచ్చారు. ఈ సందర్బంగా మల్లేశం మాటలాడుతు స్దానిక ఆరోగ్య కేంద్రంలో మేరుగైన వైద్య సేవలను ఆందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసిన మౌళిక వసతులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో కాంగ్రేస్ నాయకులు తవిటి వెంకటేశ్వర్లు పాల్గోన్నారు.

# జాతీయ చేనేత పురస్కార గ్రహీతకు ఘనంగా సన్మానం



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన యువ చేనేత కళాకారుడు కర్నాటి ముఖేష్‌ను ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మానసం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పౌండేషన్ ప్రతినిధులు మాటలాడుతు కొయ్యలగూడెం చేనేతను జాతీయ స్దాయికి తీసుకు పోవడం తమకు ఎంతగానో సంతోషం కల్గినదని తెల్పారు. ఈ కార్యక్రమములో ఫౌండేషన్ అధ్యక్షులు మానసం శ్రీనివాస్, సభ్యులు కోడి కృష్ణ, గుండు తిరుమలేష్, సంగిశెట్టి రఘు, సతీష్, సిద్దయ్య, వెంకటేశ్, ఆశోక్, కుమార్, స్వామి తదితరులు పాల్గోన్నారు.

# చౌటుప్పల్‌లో సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలి



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ఃచౌటుప్పల్ మున్సిపాలిటిలో సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతు చేస్తున్న ధర్నా కార్యక్రమము శుక్రవారంనకు 3వ రోజుకు చేరినది. ఈ సందర్బంగా శుక్రవారం బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో సభ్యులు జీవో నెంబర్–50ను రద్దు చేయాలని కోరుతు డా॥బిఆర్ అంబెద్కర్ విగ్రహనికి మరియు ఆర్‌డివో కు వినితి పత్రాలను అందించారు. ఈ సందర్బంగా ఈ కార్యక్రమములో అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ప్రదాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహయ కార్యదర్శి జిల్లా రమేష్, లైబ్రరీ సెక్రటరీ నర్రి స్వామి, తదితరులు పాల్గోన్నారు.

# ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమము



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ఃచైటుప్పల్ మున్సిపాలిటి పరిదిలోని విద్యా నగర్‌లో ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మీ మాటలాడుతు కాశ్మీర్ కోసం కయ్యానికి కాలు దువ్విన పాకిస్తాన్ ను ఓడించి భారతమాత సిగలో ఎర్రనీ గులాబిలై వికసించిన అమరవీరుల నివాళులర్పించే రోజు జూలై–26వ తేది అని తెల్పారు. అపరేషన్ విజయ్ పేరుతో పాకిస్తాన్ జవానులను మట్టికర్పించి తగిన బుద్ది చేప్పారు భారత జవానులు. ఈ యుద్దం సుమారు 60రోజులు సాగినదని తెల్పారు. అందుకు చిహ్నంగా ఈ కార్యక్రమమును యావత్ భారత దేశం ఘనంగా జురుపుకుంటుందని తెల్పారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పూజ, యువరాజు, శ్వేత, సంధ్య, జాన్సన్ పాల్గోన్నారు.

## హత్యాయత్నం కేసులో

# పది సంవత్సరాలు జైలు శిక్ష, ఐదు వేల రూ.ల జరిమానా

## ఎస్సీ, ఎస్టీ స్పెషల్ సెషన్ జడ్జ్ ఎన్.రోజా రమణి తీర్పు

## పోలీసులను అభినందించిన నల్గొండ జిల్లా ఎస్.పి.

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిరిసినగండ్ల యాదయ్య, సిరిసినగండ్ల జగన్, ఎరుకల రమేష్ అనే వ్యక్తులు అదే గ్రామానికి చెందిన కాటేపాక చంద్రయ్య అను వ్యక్తి పై దాడి చేసి కర్రలు, రాళ్లతో అతనిపై హత్యాయత్నం చేయగా కాటేపాక. ఇంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అప్పటి చింతపల్లి ఎస్.ఐ కే.ధనుంజయ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 23.08.2014 అప్పటి దేవరకొండ డీఎస్పీలు కే.మనోహర్, జి.చంద్రమోహన్ కేసు దర్యాప్తు చేసి సరైన ఆధారాలతో చార్జి షీట్‌ను ఎస్సీ ఎస్టీ కోర్ట్ నల్లగొండ కోర్టులో దాఖలు చేశారు. అనంతరం సాక్షాధారాలను పరిశీలించి జడ్జ శిక్ష ఖరారు చేసినారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాణి దామోదరం, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రాసిక్యూషన్ తరపున వాదించగా, ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడేలా ప్రస్తుత దేవరకొండ డిఎస్పీ, జి.గిరిబాబు, నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఏ.నవీన్ కుమార్, చింతపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.యాదయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అయిన ఎన్.వెంకటకృష్ణ హెడ్ కానిస్టేబుల్ లైసెన్ ఆఫీసర్ల ను జిల్లా ఎస్పీ అభినందించారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదాపు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి.

సూర్య



# గుండాల ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిని జిల్లా అదనపు కలెక్టర్





గుండాల మేజర్ న్యూస్‌: గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో ప్రభుత్వ వైద్యశాల తెలంగాణ ఆదర్శ పాఠశాల కస్తుర్బా గురకులు బాలికల పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ శుక్రవారం తనిఖీ నిర్వహించి వాటి నిర్వహణపై వివరాలు అడిగితెలసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాజర్ రిజిస్టర్ పరిశీలించి పని చేసే సిబ్బంది విధులకు ఆటంకం కలిగించకుండా సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తియిన బిల్లులను చెల్లించకపోవడంపై ఎంపీడీవో పిఆర్ఏలను మందలించారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల హాస్టల్ ముందు ప్రదేశం అంతా బురదగా మారడంతో విద్యార్థులకు ఇబ్బంది అవుతుంది అని తెలపడంతో పాచిల్ల కార్యదర్శికి వెంటనే బురద ఉన్న ప్రదేశంలో మట్టిపోయించాలని ఆదేశించారు.

# మాదకద్రవ్యాలకు మత్తుపదార్థాలకు విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలి

## చండూరు సిఐ ఏ.వెంకటయ్య




మునుగోడు, మేజర్‌న్యూస్ : మాదకద్రవ్యాలకు, మత్తుపదార్థాలకు విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలి అని చండూరు సిఐ ఏ.వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కమిటీల ఆధ్వర్యంలో మునుగోడులో సత్య ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులు, యువకులు మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ నిర్మూలన విద్యార్థుల యువత బాధ్యత అంశంపై డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి అధ్యక్షతన సెమినార్ నిర్వహించినారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన చండూరు సీఐ ఏ.వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం డ్రగ్స్ నిర్మూలన కోసం అహర్నిశలు కష్టపడడం జరుగుతుంది అన్నారు. పోలీస్ యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న డ్రగ్స్ లేని తెలంగాణ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలలో ఈ మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత విద్యార్థులు దొంగతనాలకు దోపిడీలకు మహిళలపైన అఘాయిత్యాలకు పాల్పడి ఎంతోమంది విద్యార్థులు యువకులు తమ జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా డ్రగ్స్ మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలు లేని జిల్లాగా చూడడమే ఎస్పీ, డిఎస్పీ ఏకైక లక్ష్యమని అందుకు విద్యార్థులు యువకులు మేధావులు విద్యావంతులు తమ వంతు సహాయ సహకారాలు అందించి పోలీస్ యంత్రాంగానికి సహకరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లకి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించే కిట్లుకూడ అందుబాటులోకి రావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎస్ఐ చందా వేంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్, పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, హైస్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ సత్తిరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మిరియాల భరత్, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వంశీ, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు శివ, రాజు, ప్రేమ్ సాగర్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునుగోడు-ఊకొండి-చిట్యాల

# బస్ పునరుద్ధరణ ఎప్పుడో.....?

- గత 20 సంవత్సరాల నుండి నడిచిన బస్ ఏమైనట్టు...?

- ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలంటున్న మూడు గ్రామాల ప్రయాణికులు

- అవస్థలు పడుతున్న కాలేజీ విద్యార్థులు ప్రయాణికులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఊకొండి చిట్యాల బస్ కొరకు మూడు గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, కాలేజీ విద్యార్థులు ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ బస్ పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారోనని మూడు గ్రామాల ప్రయాణికులు, విద్యార్థులు యువకులు కొండంత ఆశతో చూస్తున్నారు. గత 20 సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లా కేంద్రం ఉదయం 6.30 గంటలకు బయలుదేరి మునుగోడు ఊకొండి- చిట్యాల వరకు మూడు సార్లు రాకపోకలు కొనసాగించేది. దీంతో సులువుగా ప్రయాణికులు అటు హైదరాబాద్ వెళ్ళుటకు సులువుగా ఉండేదని కొంత మంది ప్రయాణికులు తెలుపుతున్నారు. తమ పనులు నిమిత్తం వెళ్ళేవారు ఈ బస్ రోజుకు మూడు సార్లు రాకపోకలను కొనసాగించడంతో ప్రయాణికులు సులువుగా తమ ఇండ్లకు చేరుకునే వారని కొంత మంది ప్రయాణికులు వాపోతున్నారు. ఈ బస్ పూర్తిగా రాకపోవడం వలన రోజు వారీగా జిల్లా కేంద్రానికి వెళ్లే వారు సకాలంలో బస్ లేక ప్రవైట్ ఆటో లను ఆశ్రయించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్‌ను పునరుద్ధరణ చేసినట్లయితే సకాలంలో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి వెళ్లవచ్చునని తమ అభిప్రాయాన్ని తెలుపుతున్నారు. అలాగే పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లే వారికి కూడా బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు. కానీ కరోనా సమయంలో కొ న్ని రోజులు నడిచిన తర్వాత బస్ పూర్తిగా నిలిచిపోవడంతో ప్రయాణికులు అయోమయాన్ని గురి అయ్యారని విమర్శలు వస్తున్నాయి.దీంతో ప్రయాణికుల ఇబ్బందులు వర్ణించాడానికి విలు లేకుండా పోయిందని చాలా మంది ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలుస్తుంది. ఎవరికి చెప్పుకోవాలి తెలియక తికమొక్క పడుతున్నట్లు వినికిడి. మూడు గ్రామాల నుండి తమ విద్యార్థులు పై చదువుల కోసం నల్గొండ జిల్లా




కేంద్రానికి వెళ్లి తిరిగి కాలేజీ ముగిసిన తర్వాత నల్గొండ బస్టాండ్ కు వెళ్లి సాయంత్రం భద్రంగా ఇంటికి వచ్చే వారని కొంత మంది తల్లి దండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకుంటే మా మూడు గ్రామాలకు వచ్చే బస్సును పునరుద్ధరణ చేయగలరని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ఎమ్మెల్యే, జిల్లా అధికారులు పట్టించుకోనీ మూడు గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, యువకులు విద్యార్థులు వ్యయ ప్రయాసలను తగ్గించాలని వేడుకుంటున్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

## పివైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందివ్వాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. శుక్రవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలపై పి.వై.ఎల్. ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరమైన వైద్యం, విద్యను ఉచితంగా అందివ్వాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ పరిస్థితి రోజురోజుకూ దారుణంగా తయారైందని, సరైన సౌకర్యాలు, 24గంటలు డాక్టర్లు లేక ఎమర్జెన్సీ కేసులు వస్తే హైదరాబాద్‌కి పంపుతున్నారని, ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ లాభాల కోసం ప్రభుత్వం ప్రభుత్వ హాస్పిటల్స్‌ని పట్టిచుకోవడం లేదనీ, బడ్జెట్లో ప్రజారోగ్యం గురించి ఊసే లేదనీ, అంబులెన్స్, అన్ని రకాల టెస్టులు అందుబాటులోకి తేవాలని, డాక్టర్స్ స్థానికంగా ఉండాలని, అడ్మిట్ అయిన రోగులకు 3పూటలా భోజన ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. అదే విదంగా స్వీపింగ్ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, కాంట్రాక్టర్లు ప్రభుత్వం నుండి బిల్లులు తీసుకుంటూ పేద కార్మికులకు టైం ఇవ్వకుండా వేధిస్తున్నారని, కార్మికులకు 1వ తారీకున కచ్చితంగా జీతాలు వేయాలని, హాస్పిటల్స్ సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.నరసింహా, కె.సత్తయ్య, యాదయ్య, బాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.